శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

పకడ్బందీగా ఏపీపీఎస్సీ పరీక్షలు

డిఆర్వో విజయ్ కుమార్

నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త జిల్లాలో ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు జరగనున్న ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా రెవిన్యూ అధికారి విజయ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో జిల్లా రెవెన్యూ అధికారి, సమన్వయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అటవీ శాఖ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, తానేదార్ పోస్టులు, దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్ 3 నియామకాలకు సంబంధించి నిర్వహించే పరీక్షలు నెల్లూరు రూరల్, నెల్లూరు అర్బన్, కావలి, బుచ్చిరెడ్డిపాలెం ప్రాంతాల్లోని ఐదు పరీక్షా కేంద్రాల్లో జరుగనున్నాయి. పరీక్షలు పక్కాగా నిర్వహించేందుకు పోలీస్, మెడికల్, ఆర్టీసీ, విద్యుత్ శాఖలకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఫోటో గుర్తింపు పత్రం తప్పనిసరిగా తీసుకురావాలని, పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్ నిషేధించినట్లు అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు డిఆర్ఓ తెలిపారు. ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా క్రమశిక్షణతో పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నెల్లూరు నగరంలో డంపు చేసిన పిడిఎస్ రైస్ పట్టివేత

నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేట బివిఎస్ స్కూల్ ఎదురుగా ఉన్నటువంటి లక్ష్మి సాయి నగర్ లో అక్రమ రవాణా చేసేందుకు ఇంట్లో డంప్ చేసిన పిడిఎస్ బియ్యంను శనివారం వచ్చిన సమాచారం మేరకు నెల్లూరు సివిల్ సప్లై ఏఎస్ఓ లక్ష్మినారాయణ రెడ్డి, కోవూరు డిప్యూటీ తాసిల్దార్ కే బాలకోటమ్మ పొదలకూరు రవి, ఆ డంపు చేసిన ఇంటి మీద దాడిలు నిర్వహించా రు. 600 కిలోల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని డమ్ చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఏఎ స్ఓ లక్ష్మినారాయణ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. వారితో టూ టౌన్ హెడ్ కానిస్టేబుల్ సుబ్ర మణ్యం, విఆర్ఓ రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆటోనగర్ లో అగ్నిప్రమాదం.. రూ. 9.5లక్షల ఆస్తి నష్టం

నెల్లూరు క్రైం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: స్థానిక ఆటోనగర్‌లో శనివారం తెల్లవారు జామున జరిగిన అగ్ని ప్రమాదంలో భారీ ఆస్తి నష్టం జరిగింది. వివరాల్లోకి వెళితే.. నగరానికి చెందిన షేక్ షాహుల్ ఆటోనగర్‌లో ప్లాస్టిక్ చెత్త సేకరించి ఎగుమతి చేసే దుకాణం నడుపుతుంటాడు. శనివారం తెల్లవారుజాము 3.30 గంటల సమయంలో ప్లాస్టిక్ గోదాములో భారీ ఎత్తున మంటలు చెలరేగడాన్ని గమనించి పక్క దుకాణాల నిర్వాహకులు ఫైర్ సిబ్బంది, పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు అసిస్టెంట్ జిల్లా ఫైర్ అధికారి ఎం రాజా, ఇతర సిబ్బంది కలిసి సంఘటన స్థలానికి చేరుకుని మంటలను తీవ్రంగా శ్రమించి అదుపులోకి తీసుకు రాగలిగారు. గోదాంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో రూ. 9.5 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు ఫిర్యాదు చేశారు. అయితే సకాలంలో ఫైర్ సిబ్బంది స్పందించి తీవ్రంగా శ్రమించడం వలన రూ. 30 లక్షల వరకు ఆస్తి నష్టాన్ని నివారించగలిగారు. బాధితుడి ఫిర్యాదు మేరకు వేదయపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలికపై అత్యాచారం అవాస్తవం

- జువెనెల్ హోంకు ముద్దాయిలు - రూరల్ డిఎస్పీ శ్రీనివాసరావు వెల్లడి

నెల్లూరు క్రైం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బ గ్రామంలో గత నెల 30వ తేది ఇద్దరు మైనర్ బాలురు ఓ మైనర్ బాలికపై అత్యాచారం చేశారంటూ వస్తున్న పలు ప్రసార మాధ్యమాల్లో వస్తున్న వార్తల్లో నిజం లేదని నెల్లూరు రూరల్ డిఎస్పీ జి. శ్రీనివాసరావు స్పష్టం చేశారు. శనివారం రూరల్ డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ బాలికను ఇద్దరు బాలురు కిడ్నాప్ చేశారంటూ బాలిక తల్లిదండ్రులు కోవూరు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని చెప్పారు. వెంటనే కోవూరు సీఐ ఇతర సిబ్బంది కలిసి బాలిక ఆచూకీ కనుగొన్నారని, బాలిక గాయపడి ఉండడంతో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించామని, వైద్యుల సూచన మేరకు బాలికను అక్కడ్నుంచి చెన్నైకు తరలించినట్లు తెలిపారు. న్యాయమూర్తి సమక్షంలో బాలిక వాంగ్మూలం తీసుకోవడం జరిగిందన్నారు. దురదృష్టవశాత్తూ బాలిక శుక్రవారం మృతి చెందిందని అన్నారు. తాము సేకరించిన స్టేట్మెంట్లలో ఎక్కడా కూడా బాధితురాలైన బాలికతో సహా ఎవరు కూడా అత్యాచారం జరిగినట్లు చెప్పలేదన్నారు. కానీ కొన్ని పత్రికల్లో బాలికపై గ్యాంగ్ రేప్ అంటూ వార్తలు రావడం బాధాకరమని, అలాగే బాధితురాలి పేరు పేర్కొనడం చట్ట విరుద్ధమన్నారు. మైనర్లకు సంబంధించిన కేసుల్లో బాధితుల పేర్లు, మైనర్ ముద్దాయిల పేర్లు పేర్కొనకూడదని సూచించారు.

స్మార్ట్ పోలీసింగ్ ద్వారా నేరాల నియంత్రణ

- జిల్లా ఎస్పి అజిత వేజెండ్ల- నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన ఎస్పి

నెల్లూరు క్రైం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: స్మార్ట్ పోలీసింగ్ ద్వారా ఆధునిక సాంకేతికత, డేటా విశ్లేషణ, సీసీటీవీ నిఘా, డ్రోన్లు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించి నేరాలను ముందుగానే గుర్తించి, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించవచ్చని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల పేర్కొన్నారు. ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పోలీసు అధికారులతో శని వారం ఆమె నేర సమీక్షా సమావేశంను నిర్వహించారు. అధికారులకు పీపీటీ ద్వా రా జిల్లా వ్యాప్తంగా ఉన్న ముఖ గుర్తింపు కెమె రాలు, దాని ఉపయోగాలు గురించి అవగా హన కల్పించారు. ఎఫ్ఆర్ఎస్ కెమెరాలు టెక్నాలజీ ఉపయోగించుకొని మిస్సింగ్ కేసుల్లో వ్యక్తుల్ని ట్రేస్ చేయడంలోను, నేర చరిత్ర ఆధారంగా పాత నేర గాళ్ళ కదలికలు గుర్తించడం తద్వారా సదరు ఫేషియల్ రికగ్నైషన్ సిస్టం నుండి పొందే అలెర్ట్స్ ద్వారా పాత నేరస్తులను పట్టుకోవడంలో ఈ టెక్నాలజీ ఏ విధంగా ఉపయోగపడుతుంది అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ గ్రేవ్ కేసులలో నిర్ణీత గడువు లోపల విచారణ పూర్తి చేసి, ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ పిటిషన్లను తక్షణమే పరిష్కరించాలని, డయల్ 112 కాల్స్‌కు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకోవాలన్నారు. ప్రతి కేసులో టెక్నికల్ ఎవిడెన్స్ సేకరించి దర్యాప్తు చేయాలని, తద్వారా కన్విక్షన్ రేటు పెంచవచ్చన్నారు. ఓపెన్ డ్రింకింగ్ ద్వారా నేరాలను నియంత్రించవచ్చని, దీనిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. రౌడీ షీటర్ల కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా పెంచి, అతిక్రమిస్తున్న వారి బెయిల్ రద్దు చేయించి కోర్టు ద్వారా మరలా రిమాండ్‌కు పంపించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని, ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. డ్రోన్ సర్వైలెన్స్ విరివిగా చేయాలని ఆదేశాలు. అదే విధంగా ముఖ్యమైన అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించి, తప్పక ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. అనుమానిత ప్రాంతాలలో కార్డన్ ఆపరేషన్స్ నిర్వహించాలని, మిస్సింగ్ కేసులను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వెంటనే ఛేధించాలని ఆదేశించారు. విలేజ్ విజిట్ అందరూ తప్పక చేయాలని, తద్వారా రాబోయే సమస్యలను అరికట్టవచ్చన్నారు. రాత్రి పూట అన్ని స్టేషన్లలలో గస్తీలు ముమ్మరం చేయాలనీ, అనుమానితుల వేలిముద్రలు సేకరించాలని సూచనలిచ్చారు. అనంతరం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పొక్సో, రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సెక్షన్ కేసులు, ఎన్ఫోర్స్‌మెంట్ వర్క్, డిపిఓకు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ వారెంట్స్, ఎన్డిపిఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జనవరి నెలలో మంచి ప్రతిభ చూపిన అధికారులకు, సిబ్బందికి ఎస్పీ ప్రసంసా పత్రాలు అందచేశారు. ఈ సమావేశంలో అడిషనల్ యస్‌పి (అడ్మిన్) సిహెచ్. సౌజన్య, టౌన్ ఏఎస్పీ దీక్ష, జిల్లాలోని డిఎస్పీ, సీఐ, ఎస్సలు పాల్గొన్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, ఫిబ్రవరి7 ,ప్రభా త వార్త: మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శని వారం సాయంత్రానికి 1720క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 69.893 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 300, పెన్నా డెల్టా 1400, కండలేరు వరద కాలువకు 2000 క్యూసెక్కులు, పెన్నా నదికి 1400 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం99.470మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

నెల్లూరునగరపాలక సంస్థ ప్రత్యేక సర్వసభ్య సమావేశం

మొత్తం అజెండాలు ఆల్ పాస్ అని ప్రకటించిన ఇన్‌చార్జ్ మేయర్
మా గిరిజన మేయర్ స్థానం మా గిరిజనులకే ఇవ్వండి
అంటూ కౌన్సిల్‌లో నిరసన తెలిపిన మాజీ మేయర్ స్రవంతి

నెల్లూరు కార్పోరేషన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని కార్పోరేషన్ కార్యాలయంలోని డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలామ్ కౌన్సిల్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించారు. ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ అధ్యక్షతన జరిగినఈ సమావేశంలో నగరపాలక సంస్థ కౌన్సిల్ సభ్యుల సమక్షంలో 14 మెయిన్ అజెండా, 13 సప్లిమెంటరీ అజెండా,11 టేబుల్ అజెండాలుగామొత్తం 38 తీర్మాణాలను అజెండాగా ప్రకటించగా, అన్ని తీర్మాణాలను కౌన్సిల్ ఆమోదించినట్లు ఇన్‌చార్జ్ మేయర్ ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అజెండాలోని అన్ని అంశాలు ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పన, ఆరోగ్య భద్రత, నగరాభివృద్ధే ధ్యేయంగా రూపొందించబడినవని, డివిజన్లకు సంబంధించిన ముఖ్యమైన అంశాలను అజెండాలో పొందుపరిచామని తెలిపారు. ప్రధానంగా దోమల నివారణ కోసం తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్త చర్యలను నగరపాలక సంస్థ పరిధిలో ప్రణాళి కబద్ధంగా చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నామని తెలిపారు. భూగర్భ డ్రైవ్‌కనెక్షన్‌కు ప్రతి ఒక్క గృహం అనుసంధానించేలా అవగాహన కల్పించాలని కార్పోరేటర్‌లకు కోరారు. నగర అభివృద్ధికి అవసరమైన మూలధనం ఏర్పాటు కోసం ప్రభుత్వం రూపొందించిన బిపిఎస్, ఎల్ఆర్ఎస్ పథకాలపై స్థానిక ప్రజలందరికి అవగాహన కల్పించి ఆయా పథకాలను సద్వినియోగం చేసుకునేలా స్థానిక కార్పోరేటర్లు కృషి చేయాలని సూచించారు. డివిజన్ల కార్పోరేటర్ల సహకారంతో, నెల్లూరు నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారుల పర్యవేక్షణలో నగరాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తామని పేర్కొన్నారు.

మా గిరిజన మేయర్ స్థానం మా గిరిజనులకే ఇవ్వాలంటూ కౌన్సిల్‌లో నిరసన తెలిపిన మాజీ మేయర్ స్రవంతి

మా గిరిజన మేయర్ స్థానం మా గిరిజనులకే ఇవ్వండి, మేయర్ స్థానానికి ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలంటూ కౌన్సిల్‌లో ప్లకార్డులను చేతబట్టి పోడియంపైకి వెళ్ళడం మాజీ మేయర్‌కు మద్దుతుగా వైసిపి కార్పోరేటరులు కూడా గొంతు కలవడం ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ఏమి చేయలేని పరిస్థితుల్లో అజెండాలోని అన్ని అంశాలపై చర్చ లేకుండా ఆల్‌పాస్ అంటూ సభను వాయిదా వేసి ముగించారు. ఎస్టి జనరల్ కేటగిరి మేయర్ పీఠంపై ఇన్‌చార్జ్ మేయర్ పేరుతో ఎస్‌టిలన కాకుండా ఇతరులైప వేరొకరిని కూర్చోబెట్టడంపై కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. మాజీ మేయర్ పొట్లూరి స్రవంతి ఒకే ఒక్క మహిళా కార్పోరేట్‌గా కొంతమంది వైసిపి కార్పోరేటర్ల మద్దతుతో మొత్తం 42మందికి పైన మద్దతు ఉన్న కూటమి కౌన్సిల్‌కు ఒకే ఒక్క ప్లకార్డుడతో చెక్ పెట్టారని పలు విమర్శలు వినిపిస్తున్నాయని సమాచారం. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ సయ్యద్ తహసీన్, కోఆప్షన్ సభ్యులు నగరపాలకసంస్థ డివిజనుల కార్పోరేటర్లు, కమిషనర్ వై.ఓనందన్, నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అపవిత్రం చేసిన రాజకీయ శక్తులను తిరస్కరించాలి
కావలి ఎమ్మెల్యే దగుమాటి

కావలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : పవిత్రమైన ప్రదేశాలను అపవిత్రం చేసిన రాజకీయ శక్తులను రాష్ట్ర ప్రజలు శాశ్వతంగా తిరస్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి టిడిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గత వైసిపి పాలకుల పాలన రాక్షస పాలనగా సాగిందని దేవాలయాల పవిత్రతను కూడా దెబ్బతీశాయని ఆరోపించారు. కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రసాదాల తయారీలో కల్తీ నెయ్యి వినియోగం జరిగినట్లు వచ్చిన నివేధికలు ఆ పాలకుల వైపల్యానికి నిదర్శనమన్నారు. వైసిపి నేతలే తప్పు జరిగిందని పరోక్షంగా ఒప్పుకొంటున్నారని అన్నారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపి స్వర్ణాంధ్రప్రదేశగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా కంకణబద్ధులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో ప్రజలు భయభ్రాంతులకు గురైనారని కూటమి ప్రభుత్వం ఏర్పడి 18నెలలుగా ప్రజలు యదేచ్ఛగా జీవిస్తూ పార్టీలతో సంబంధం లేకుండా స్వచ్ఛగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, సోమశిల ప్రాజెకుట మాజీ ఛైర్మెన్ కర్లగుంట మదుబాబునాయుడు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను కాపాడండి

- జిల్లాలో 2500 ఎకరాల వక్ఫ్ భూమి ఉంది కొన్నిటికి అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయి
- వాటిని గుర్తించి రిజిస్ట్రేషన్లు క్యాన్సిల్ చేయమని జిల్లా కలెక్టర్‌కు వినతి
- 65 వేల ఎకరాలు ఉన్న వక్ఫ్ భూమిని 80 వేల ఎకరాలకు తీసుకుని వచ్చాం
- ఉమీద్ పోర్టల్ డిజిటలైజేషన్‌ను భారతదేశంలోనే ఏపీ 100 శాతం పూర్తి చేసింది
- ప్రతినెల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం జరగాలి
- ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్

నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త నెల్లూరు నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు పలు వక్ఫ్ విషయాల పై చర్చించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో 2500 వేల ఎకరాల వక్ఫ్ భూమి ఉందని వాటిలో కొంతమేరకు అన్యాక్రాంతమయ్యాయని మరికొన్నిటికి దొంగ పాస్ బుక్‌లు తయారు చేసుకుని ఉన్నారని తెలిపారు. వాటిని గుర్తించి జిల్లా కలెక్టర్‌కు అందజేశామని వాటి అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని కోరామని మంగళవారం లోపు యాక్షన్ తీసుకుంటామని తెలిపినట్లు వివరించారు. ఉమీద్ పోర్టల్‌లో వక్ఫ్ ఆస్తులను డిజిటలైజ్ చేసామని భారతదేశ వ్యాప్తంగా గెజిటెడ్ వక్ఫ్ ఆస్తులను మొట్టమొదట ఏపీ వక్ఫ్ బోర్డ్ 100 పూర్తి చేసిందని తెలిపారు. గతంలో 65 వేల ఎకరాలుగా ఉన్న వక్ఫ్ భూమిని, గెజిట్లు ఐఎఫ్ఆర్‌లు, రికార్డులు అన్ని పరిశీలించి వాటిని 81 వేల ఎకరాలుగా గుర్తించి పోర్టల్ లో నమోదు చేశామని తెలిపారు. దేవాలయాల భూములు కాపాడినట్లు వక్ఫ్ భూములను కూడా కాపాడాలని చంద్రబాబు తనకు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం అన్ నోటిఫైడ్ వక్ఫ్ ఆస్తులను డిప్టిలైజ్ చేయాలని, వాటికి అవసరమైన పత్రాలను త్వరితగతిన అర్జీదారులకు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి నెల నిర్వహించాల్సిన వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ మీటింగ్‌ను బిజీ షెడ్యూల్స్ వల్ల నిర్వహించలేకపోయారని, భవిష్యత్తులో ప్రతినెల నిర్వహించవలసిందిగా సూచించినట్లు తెలిపారు. ఆస్తులను రక్షించడమే కాదు వాటి ద్వారా ఆదాయాన్ని పెంచి సంక్షేమం చేయాలని తెలిపారు. నెల్లూరులోని వక్ఫ్ భూమిలో మంత్రి నారాయణ ఇరవై కోట్ల రూపాయల సిఎస్సార్ నిధులతో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మిస్తున్నామని, కనుమూరులో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా మరో నాలుగు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను ప్రారంభిస్తామని శుభవార్త చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ముస్లిం సమాజానికి అండగా నిలబడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నన్నే సాహెబ్, ఇంతియాజ్, పాషా మొహిదీన్, నౌషాద్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ప్రశాంతమ్మ పరామర్శ
- అండగా ఉంటామని హామీ

కోవూరు,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : కోవూరు మండలం గుమ్మలదిబ్బ కొత్త కాలనీలో బాలిక మృతి ఘటనపై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే స్పందించి చెన్నైలో ఉన్న బాధిత కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె బాలిక తల్లిదండ్రులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇదివరకే పోలీసు అధికారులకు తెలియజేశామన్నారు. కుటుంబానికి అన్నివిధాల తాము అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని , ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

డిప్యూటీ సిఎంను కదిలించిన విద్యార్థుల వీడియో

తక్షణం స్పందించిన ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

గుజ్జలవారిపల్లి రోడ్డు నిర్మాణానికి రూ.86 లక్షల విడుదల

నెల్లూరు,ఫిబ్రవరి 7ప్రభాతవార్త-విద్య మాఊరికి రోడ్డుకావాలి పవన్ సార్.... వెంటనే రోడ్డు నిర్మా ణం చేపటండ్డి అం టూ నెల్లూరు జిల్లా కొండాపురం మండలం గుజ్జలవారి పల్లి గ్రామంలోని విద్యార్థులు సోషల్ మీడియాలో పోస్టు చేసిన ఓ వీడియో ఏకంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కోణిదల పవన్‌కళ్యాణ్‌ను కదిలించింది. పాఠశాలకు విద్యార్థులు వెలుతున్న తీరునుచూసి చెల్లించిపోయిన పవన్‌కళ్యాణ్ తక్షణం జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లాతో మాట్లాడి రోడ్డు మంజూరుకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ మాట్లాడుతు విద్యార్థులు తమ ఊరుకురు రోడ్డు కావాలని అడిగిన వీడియో చూసి చెలించి పోయానన్నారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అంచనాలు రూపొందించి రోడ్డు మంజూరు చేయ్యాలని ఆదేశించటం జరిగిందన్నారు. సుమారు 1.6 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.86లక్షల అంచనాలో ప్రతిపాధలను అందాయని, దీనిని వెంటనే ఆమెదించటం జరుగుతుందన్నారు. నిత్యం గుజ్జలవారిపల్లి నుండి పాఠశాలలకు పంట పొలాలు, మట్టి రోడ్డు గుండా ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్నారని, దీనిని శాశ్వత పరిష్కారంగా రోడ్డును ఆమోదించటం జరిగిందన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోని వచ్చిన నాటి నుండి పల్లె పండుగ1.0, పల్లె పండుగ 2.0తో పాటూ సాస్కీ నిధులతో రూ. 55 కోట్ల రూపాయాల విలువచేసే రోడ్లను నిర్మించటం జరిగిందని గుర్తుచేశారు. నెల్లూరు జిల్లా పరిధిలో మోత్తం 641 రోడ్లు నిర్మాణం చేపట్టామన్నారు. సాస్కీ నిధులతో మరో 9 కోట్లు వెచ్చించి నాలుగు ప్రధాన రహదారులు నిర్మాణం చేపట్టామన్నారు. అలాగే దుత్తలూరు మండలం డికేడీ నుండి కొత్త పేట మధ్య 6.5 కిలోమీటర్లు, కొండపురం పరిధిలోని నేకునంపేట ఇసుకపాలెం మధ్య 5.8 కిలోమీటర్ల రోడ్డు, సీతారామపురం మండలం పరిధిలోని కేయూఎస్ రోడ్డు, దేవిశెట్టి పల్లి , వింజమూరు మండల పరిధిలో రావిపాడు అప్రోచ్‌రోడ్డుకు నిర్మాణ అనుమతులు మంజూరు చేయటం జరిగిందన్నారు. సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడిఉందని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.

ప్రజాప్రతినిధులకు సంస్కారం ముఖ్యం

వెంకటాచలం, జనవరి 7, ప్రభాతవార్త : మేం కాకాణి దోపిడీలు, పాపాలను మాత్రమే బయ టపెట్టాం.. .ఆయన గొప్ప చరిత్ర జోలికి ఎప్పుడూ వెళ్లలేదుగోవర్ధన్ రెడ్డి భాషను ఆయన కుటుంబసభ్యులు అంగీకరిస్తారాకాకాణి వాడుతున్న నీచాతినీచమైన భాషను వైసీపీ శ్రేణులే ఖండిస్తున్నాయి..అవేం మాటలని ముఖం మీద కొడుతున్నారువెంకటాచలంకు చెందిన యువత టీడీపీలో చేరడమే అందుకు నిదర్శనంటీడీపీ యువనేత యనమల రాజేంద్ర ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన ఉప్పు అశోక్, ఉప్పు పద్మయ్య, తురకా బాలరాజు, ఉప్పు దయాకర్, ఉప్పు సాయిబాబా, అంకయ్య, ప్రసాద్ తదితరులకు ఆత్మీయ ఆహ్వానం పలికిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వెంకటాచలం వడ్డిపాళెంతో పాటు ఇడిమేపల్లి వడ్డిపాళేనికి చెందిన 30 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిక అల్లీపురంలో జరిగిన **ఈ చేరికల కార్యక్రమం సందర్భంగా మీడియాతో సోమిరెడ్డి మాట్లాడుతూ** రాజకీయాల్లో గెలుపోటములకు ఎప్పుడూ పొంగి పోలేదు..భయపడలేదుఅధికారం ఉన్నా, లేకపోయినా ప్రజల మధ్యే బతుకుతున్నారాజకీయంగా ఆనంకు టుంబంతో పోరాడాం...కోట, వాకాడులో నల్లపరెడ్డి, నేదురుమల్లి కుటుంబాల మధ్య దశాబ్దాల వైరం నడి చింది, ఆదాల ప్రభాకర్ రెడ్డి, సీవీ శేషారె

ఆపదలో అభయహస్తం.. మానవత్వానికి నిలువుటద్దం

ఇందుకూరుపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : నిస్వార్థ సేవకు నిలువుటద్దం.. కష్టాల్లో ఉన్న వారికి కొండంత అండ.. ఇది నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి నాయకత్వ లక్షణం. వారి అడుగు జాడల్లో నడుస్తూ ప్రజల కన్నీరు తుడవడమే ధ్యేయంగా పెట్టుకున్న దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, దువ్వూరు పావనిరెడ్డి దంపతులు నిడుముసలి గ్రామంలో మరోసారి తమ ఉదారతను చాటుకున్నారు. విషాధంలో వెలుగు నింపిన వైనంః ఇందుకూరుపేట మండలం నిడుముసలి గ్రామంలో ఒకే రోజు ఇద్దరు వ్యక్తులు మరణించడం ఆ గ్రామంలో తీవ్ర విషాధాన్ని నింపింది. పేదరికం ఒక వైపు, ఆత్మీయుల మరణం మరో వైపు ఆ కుటుంబాలను కుంగదీశాయి. ఈ బాధాకరమైన విషయం వేమిరెడ్డి కుటుంబ సభ్యుల దృష్టికి వెళ్లిన వెంటనే, వారు క్షణ కాలం కూడా ఆలస్యం చేయకుండా స్పందించారు.

తక్షణ ఆర్థిక భరోసాః ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, పావనిరెడ్డి బాధిత కుటుంబాల వద్దకు నేరుగా వెళ్లారు. మాస్ జకరయ్య మృతితో పుట్టెడు దు:ఖంలో ఉన్న వారి కుటుంబానికి అంత్య క్రియల ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా గోని చెన్నమ్మ మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం మరో రూ.5వేలు సహాయం అందజేసి అండగా నిలిచారు.

ప్రజల నేతలు.. ప్రజల కోసంః పదవులు ఉన్నా లేకున్నా ప్రజల సేవలో ఉండటమే మాకు తృప్తినిస్తుంది. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరిగే వరకు మేము పోరాడతాం, అండగా ఉంటాం అని ఈ సందర్భంగా దువ్వూరు దంపతులు ఉద్వేగంగా పేర్కొన్నారు. బాధలో ఉన్న వారిని ఆదుకోవడంలోనే అసలైన రాజకీయ నాయకత్వం ఉంది. నిడుముసలి గ్రామంలో నేడు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, పావని రెడ్డి చేసిన ఈ పని కేవలం సాయం మాత్రమే కాదు, ఆ కుటుంబాలకు కొండంత ధైర్యం. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, వేమిరెడ్డి కుటుంబాల సేవా తత్పరతను వేనోళ్ల కొనియాడారు. చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

విద్యుత్ శాఖ నిర్లక్ష్యం

ఇందుకూరుపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : ఇందుకూరుపేట మండలంలో ఘోరప్రమాదం చోటు చేసుకుంది. విద్యుత్ శాఖ అధికారులు అజాగ్రత్తగా ఒకరి ప్రాణాన్ని బలిగొనగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. జగదేవిపేటలో ప్రస్తుతం రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం పాత విద్యుత్ స్తంభాలను తొలగించి, కొత్త వాటిని అమర్చే పనులు చేపట్టారు. అయితే విద్యుత్ సరఫరాను నిలిపివేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో పనులు చేస్తున్న కూలీలకు ప్రమాదవశాత్తు హైటెన్షన్ విద్యుత్ వైర్లు తగిలాయి. ఉలవపాడు మండలం చాకిచెర్ల గ్రామానికి చెందిన కావేరి జాలయ్య(45) విద్యుత్ షాక్‌కు గురై జాలయ్య అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వెంట్ రమణయ్య సీనయ్యలను స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. విద్యుత్ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు మండిపడుతున్నారు. లైన్ క్లియరెన్స్ తీసుకోకుండా పనులు ఎలా ప్రారంభిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తరచూ ఇలాంటి ప్రాణనష్టం జరుగుతోందని, మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పట్టా కలిగిన ఇంటిని కూల్చడం అన్యాయం



నెల్లూరు అగ్రికల్చర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : నెల్లూరులోని మూలాపేటలో ఉన్న రామిరెడ్డి డ్రైన్ మరమ్మత్తుల సందర్భంగా పాముల మాన్యం పట్టా భూముల్లో ఉన్న ఇంటిని మున్సిపల్ అధికారులు కూలగొట్టడం అన్యాయమని బీజేపీ నేత మిడతల రమేష్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సమాధి శ్రీనివాసులు సంయుక్తంగా పేర్కొన్నారు. శనివారం వారిరువురు పార్టీ నేతలతో కలిసి అధికారులు కూల్చివేసిన ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ పార్టీకి చెందిన నిరుపేద బీసీ కుటుంబానికి అన్యాయం జరగకూడదని ముందస్తుగా ఇరిగేషన్ అధికారులతో చర్చించామన్నారు. 70 సంవత్సరాలుగా నివాసం ఉన్న ఆ పట్టా భూమిని 15 ఏళ్ల క్రితం కోర్టు ద్వారా రిజిస్టర్ చేయడం జరిగిందన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఆ నిరుపేద ఇంటిని, ఇరిగేషన్ అధికారులకు గానీ రెవెన్యూ అధికారులకు గానీ తెలియజేయకుండా కూల్చివేశారని వెల్లడించారు. రామిరెడ్డి డ్రైన్‌లో చేస్తున్న నిర్మాణాలు సుప్రీం కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఉన్నాయన్న విషయాన్ని మున్సిపల్ ఇరిగేషన్ అధికారులు గుర్తుకు తెచ్చుకోవాలని రమేష్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అధికారులను గౌరవించి తాము విజ్ఞప్తి చేసుకున్నామని, ఆ విషయాన్ని మున్సిపల్ కమీషనర్ పరిగణలోకి తీసుకోకుండా దుర్మార్గంగా వ్యవహరించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి, మున్సిపల్ మంత్రి నారాయణకు మంచి పేరు రావాలన్న సదుద్దేశం మున్సిపల్ కమీషనర్ నందన్‌కు లేనట్టుగా స్పష్టమవుతుందని అన్నారు. కూల్చిన ఇంటిని వెంటనే పునర్నిర్మించకపోతే లోకాయుక్తలో న్యాయం కోసం పిటిషన్ దాఖలు చేస్తామని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు కందికట్ల రాజేశ్వరమ్మ, విజయశ్రీ, పద్మావతి, సృజన, ఆదినారాయణ, ప్రభావతి, చిట్టిబాబు, దాసరి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి శ్రీకారం అదే మా లక్ష్యం

వింజమూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : వింజమూరు మండల అభివృద్ధి లక్ష్యంగా ఆదివారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు ఎంపీపీ వనిపెంట హైమావతి తెలిపారు. శనివారం మండల సర్వసభ్య సమావేశం అనంతరం స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గడిచిన 40 సంవత్సరాలుగా ఏ ఒక్క నాయకులు పట్టించుకోని డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో నుడా సంస్థ తోడ్పాటుతో ఆదివారం శంకుఠ్ఠాపన కార్యక్రమంతో శ్రీకారం చుడుతున్నట్లు ఆమె తెలిపారు. సుమారు కోటి రూపాయల పైచిలుకు నిధులతో స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం సమీపంలోని ప్రధాన రహదారి వద్ద నుండి సిద్దార్థ నగర్ వరకు ఈ డ్రైనేజీ ఏర్పాటును చేస్తున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ గత నాలుగేళ్లలో మండల అభివృద్ధి నోచుకోలేదని గత నెల 5వ తేదీన ఎంపీపీ మండల నూతన ఎంపీపీగా ఎన్నికైన వనిపెంట హైమావతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ మొదటి సర్వసభ్య సమావేశంలోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వింజమూరు పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థను చూసి గతంలోనే తీవ్రంగా చలించాడని సుమారు పది కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు తయారు చేసి ఉంచడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ప్రస్తుతం నుండి 87 లక్షల రూపాయలు మండల గ్రాంట్ నుండి 30 లక్షల రూపాయలను వెచ్చించి ఈ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతే కాకుండా ముఖ్యంగా మండల పరిధిలోని 12 సెగ్మెంట్లలో తాగునీరు, రోడ్లు డ్రైనేజీ మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీకి భయం పట్టుకుందని అందుకే సభను సజావుగా జరగకుండా అడ్డుకునేందుకు చాలా అడ్డంకులు సృష్టించారని వాటిని చేపించుకొని సమావేశాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. సమావేశానికి 12 మంది ఎంపీటీసీలు హాజరు కావాల్సి ఉండగా 11 మంది ఎంపీటీసీలు ఒక కోఆప్షన్ నెంబర్ హాజరయ్యారు. వారిలో ఆరుగురు ఈ సమావేశాన్ని వ్యతిరేకించినప్పటికి ఐదు మంది ఎంపీటీసీలు ఒక కోఆప్షన్ నెంబర్, ఎంపీపీ కాస్టింగ్ ఓటుతో ఈ సమావేశాన్ని నిర్వహించామని దాంతో ధర్మమే గెలిచిందన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ఎంపీ సహకారంతో మండల అభివృద్ధిని చేపడతామని తెలిపారు. ప్రస్తుతం వైసీపీ నేతలు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో తమ పార్టీ ఉనికి కోల్పోతుందని భయంతో ఇలాంటి రాద్ధాంతం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, పట్టణ అధ్యక్షులు గురజాల గోపి, పి.మాల్యాద్రి, చల్లా శ్రీనివాసులు యాదవ్, ఎంపీటీసీలు బి.సుమలత, పల్లా పురుషోత్తం, సాధం మౌనిక, కాటం ప్రసన్న, కోఆప్షన్ సభ్యులు రఫీ, నాయకులు కే.శ్రీనివాస నాయుడు, బి.వెంకట రమణారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు అంబటి ఈశ్వర్‌రెడ్డి, జయంత్‌రెడ్డి, పల్లా మధు సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయికి అన్నదానానికిక 1,01,116 విరాళం

బుచ్చి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి అన్నదానానికి చెన్నై వాస్తవ్యులు ఎన్ ప్రభాకర్‌రెడ్డి, సుహాసిని దంపతులు శనివారం ఆన్‌లైన్ ద్వారా శ్రీవార్లకు నిత్య అన్నదానంకి 1,01,116 విరాళం సమర్పించారు. ఈ సందర్భంగా దాత గోత్రనామములతో స్వామి అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

సంగంలో డ్రోన్ గస్తీ నిర్వహించిన ఎస్ఐ రాజేష్

సంగం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : జిల్లా ఎస్పి అజితా వేజెండ్ల ఆదేశాల మేరకు ఎస్ఐ రాజేష్ డ్రోన్ గస్తీ నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాల నివారణకు డ్రోన్ ద్వారా పలు ప్రాంతాల పర్యవేక్షణ చేశారు. ఓపెన్ డ్రింకింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మద్యం సేవించి బహిరంగంగా తిరిగితే కేసులు నమోదు చేస్తామన్నారు. చైన్ స్నాచింగ్ ఘటనలు జరుగుతున్నాయి. వాకింగ్ చేసే మహిళలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు డ్రోన్ గస్తీ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

పాఠశాలల ఉన్నతికి " విద్యాంజలి "

బుచ్చి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : పాఠశాలలలో విద్యా ప్రమాణాలు మౌళిక సదుపాయాలను సమాజ భాగస్వామ్యంతో అను సంధానం చేసి మెరుగు పరచడానికి విద్యాంజలి కార్యక్రమం ఉపయోగ పడుతుందని ఎంఇఒ దిలీప్‌కుమార్ అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం డిఎల్ఎన్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన బోధన,నైపుణ్యాలు,సహపాఠ్య కార్యక్రమాలకు ఈ కార్యక్రమం ఒక అద్భుత వేదిక అన్నారు. విద్యాంజలి కార్యక్రమంలో వాలింటరీ ,ఎన్‌జీవోస్,కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద పాఠశాలల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడానికి వీలు అవుతుందన్నారు. యుడైన్ సెంటర్ కలిగిన ప్రతి పాఠశాల విద్యాంజలి పోర్టల్‌లో నమోదు చేసుకొని వారికి కావలసిన సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా పివి రత్నం, ఓ వెంకటేశ్వరరావు, గండికోట సుధీర్‌కుమార్, వ్యవహరించిన ఆన్‌లైన్ పాఠశాలను ఎలా రిజిష్టేషన్ చేసుకోవాలి సేవలను ఎలా వినియోగించుకోవాలని అనే కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్లు పాల్గొన్నారు.

జననీ దృవీకరణ పత్రం నమోదుపై విచారణ

సీతారామపురం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : సీతారామపురం బిట్ -1 పరిధిలోని ఒ మహిళకు సంబందించిన జనన దృవీకరణ పత్రం నమోదు వివరాలపై సమగ్ర విచారణ జరిపించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల ప్రకారం సోమశిల ప్రాజక్టు స్పెషల్ డిప్యూటి కలెక్టర్ వెంకటరెడ్డి శనివారం సీతారామపురం లోని బిట్ 1 సచివాలయంలో విచారణ చేపట్టారు. ఈ మహిళకు సంబందించి జనన దృవీకరణ పత్రాల రికార్డులు పరిశీలించారు. విచారణలో జనన దృవీకరణ పత్రంకు సంబందించిన వివరాలు సక్రమంగా ఉన్నాయని స్వీకరించిన ఆదారాలను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపుతున్నామని అన్నారు. అనంతరం జనన,మరణ దృవీకరణ వివరాలను పకడ్బందిగా నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారి చేశారు. ఈకార్యక్రమంలో సీతారామపురం ,ఉదయగిరి తహసిల్దారులు షేక్.ఫజిహా,రాంమోహన్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

మేకపాటిని కలిసిన వైసిపి యూత్‌నాయకులు

సీతారామపురం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ సిపి సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శనివారం సీతారామపురం మండల వైసిపి యువనాయకులు పాలగిరి ముద్దు కృష్ణమ రాజు,కప్పా సురేంద్రరాజులు మర్యాదపూర్వఖంగా కలిశారు. మేకపాటికి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా సీతారామపురం మండల రాజకీయాలపై చర్చించారు. సీతారామపురం మండలంలో వైఎస్ఆర్ సిపి బలోపేతంపై దృష్టి సారించి యువతను వైసిపివైపు ఆకర్షించేలా కార్యక్రమాలు నిర్వహించాలని మేకపాటి సూచించినట్లు వారు తెలిపారు. అదే విధంగా కూటమి వైపల్యాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి గతంలో జగనన్న చేసిన మంచి పనులను ప్రజలకు గుర్తు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జలదంకి మండల వైసిపి యూత్ కన్వీనర్ వినయ్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీపీఆర్ నేత్ర శిబిరానికి విశేష స్పందన

వింజమూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : వింజమూరు మండలంలో పేద గ్రామీణ వాసులకు కంటి వెలుగులు ప్రసాదిస్తున్న వీపీఆర్ నేత్ర వాహన వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తుంది. మండలంలో జరుగుతున్న వైద్య శిబిరాలలో భాగంగా శనివారం వింజమూరు పంచాయతీ పరిధిలోని ఎర్రబల్లిపాలెంలో జరిగిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరానికి సుమారు 430 పై చిలుకు కంటి రోగులు హాజరయ్యారు. వీరందరికి ప్రత్యేక పరికరం ద్వారా పరీక్షలు నిర్వహించి అవసరమైన 190 మందికి కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లు యాదవ్‌లు మాట్లాడుతూ వీపీఆర్ నేత్ర వాహన వైద్య శిబిరానికి ఎంతో స్పందన ఉందని మన నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదిస్తున్న వేమిరెడ్డి దంపతులు సదా చిరస్మరణీయులని పేర్కొన్నారు. పరోపకారార్థం ఇదం శరీరం అన్న సూక్తి ప్రకారం వేమిరెడ్డి దంపతులు సేవ కోసమే కృషి చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గణపం సుదర్శన్‌రెడ్డి, పట్టణ వాసులు గురజాల గోపి, పట్టణ ఉపాధ్యక్షులు మంచాల శ్రీనివాసులు నాయుడు, సొసైటీ డైరక్టర్ కోడూరు నాగిరెడ్డి, నాయకులు దుదిగుంట శ్రీనివాసులురెడ్డి, గున్నం శ్రీనివాస్‌రెడ్డి, ఎన్నపల్లి పెంచలరావు, చేజర్ల భాస్కర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు అంబటి ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాస నాయుడు ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.

మద్యం సేవించి టిప్పర్ నడిపిన డ్రైవర్

చిల్లకూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : మద్యం సేవించి టిప్పర్ వాహనం నడిపిన డ్రైవర్‌ను, వాహనాన్ని చిల్లకూరు పోలీసులకు ఎంవిఐ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు అప్పగించారు. వివరాలిలా. రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6వ తేది శుక్రవారం ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తుండడంతో ఏపి 39 డబ్ల్యూఎఫ్ 1123 అనే టిప్పర్ డ్రైవరు తాగి వాహనం నడిపినట్లు రుజువు కావడంతో కేసు నమోదు చేసి డ్రైవర్‌ని, వెహికల్‌ని రెండు ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు చిల్లకూరు పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ప్రతి వారం ఈ డ్రంక్ అండ్ చెకింగ్ అనేది కొనసాగుతాయని ఆర్టీవో కిషోర్ తెలిపారు.

జానకిరామి రెడ్డి పార్థివదేహానికి నివాళ్ళు అర్పించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్

చిల్లకూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: చిల్లకూరు మండలంలోని వరగలి గ్రామంలోని యరటపల్లి జానకిరామి రెడ్డి పార్థివదేహానికి గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ శనివారం నివాళ్ళు అర్పించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌గా పనిచేసిన యరటపల్లి జానకిరామి రెడ్డి, చిల్లకూరు మండలంలోని పలు దేవాలయాలను అభివృద్ధి చేసి ప్రజల మనసుకు దగ్గరైన నాయకుడుగా పేరు గడించారు. అయితే గురువారం జానకిరామి రెడ్డి హఠాత్తుగా చనిపోవడంతో ప్రజలు, అభిమానులు తీవ్ర శోకంలో మునిగిపోయారు. పార్టీలకతీతంగా జానకిరామ్ రెడ్డి అభిమానులు కుటుంబ సభ్యులు భారీ ఎత్తున అంత్యక్రియల్లో పాల్గొనడం ఇంటి నుండి స్మశాన వరకు అంతిమయాత్ర తప్పెట్లు భాజా భజంత్రీలుచ బాణాసంచా కాలుస్తూ బైక్ ర్యాలీ నిర్వహిస్తూ జై వైజేఆర్ అంటూ యాత్ర సాగింది. అనంతరం వారి కుమారుడు పల్లి శరణ్ రెడ్డి, జానకి రామ్ రెడ్డి పార్థవ దేహానికి దహణ సంస్కారం చేసారు.

ఆర్థిక బకాయిలు కోరుతు పోస్టు కార్డు ఉద్యమం

చేజర్ల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : యుటిఎఫ్ రాష్ట్ర జిల్లా కమీటి ల పిలుపు మేరకు పిఆర్‌సి కమీషన్ చైర్మన్‌ను వెంటనే నియమించాలని,పేరుకొని పోతున్న ఆర్థిక బకాయిలు చెల్లింపు, తదితర ఆర్థిక సమస్యల సాధన కోరుతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రికి యుటిఎఫ్ చేపట్టిన పోస్టు కార్డు ఉద్యమ కార్యక్రమంలో భాగంగా శనివారం సాయింత్రం చేజర్లలలో యుటిఎఫ్ చేజర్ల మండల నాయకులు సభ్యులు పోస్టు కార్డులను ముఖ్యమంత్రికి రాశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆర్‌వి కృష్ణారెడ్డి, జిల్లా కౌన్సిలర్ మాదాల రవిబాబు, ఎ.సుబ్రమణ్యం,ఆది వెంకటేశ్వర్లు,చల్లా మాదవ, మస్తాన్‌బాషా మండలంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాపూరులో మారోమారు ఆక్రమణల తోలగింపుకు రంగం సిద్ధం

రాపూరు,ఫిబ్రవరి07ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాపూరులో కోయ్యలమిల్లు వద్ద నుండి దాబల చెరువు వరకు జాతియ రహ దారి వెంబడి వున్న ఆక్రమణల తోలగింపుకు రంగం సిద్ధమై తున్న ట్లు తెలుస్తుంది. ఈ మేరకు జాతియ రహదారి ఇంజ నీరింగ్ అది. కారులు శనివారం పలు ప్రాంతాలలో కోలతలు తీశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జాతియ రహదారి వెంబడి ఎంత మేర ప్రభుత్వ స్థలాలు ఆక్రమ ణలకు గురైతున్నాయో కోలతల ద్వారా పరిశీలించి నెషనల్ హైవే అధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు.

ఉపాధీహామి పథకం సమన్వయ సమావేశం

సీతారామపురం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : సీతారామపురం మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధీహామి పథకం కింద 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులకు సంబందించి సామాజిక తనీఖి ప్రారంభం అవుతున్న నేపద్యంలో శనివారం సామాజిక తనీఖి ,ఉపాధీ హామి సిబ్బందితో డిప్యూటి ఎంపిడిఒ శివప్రసాద్‌రావు సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సామాజిక తనీఖి సిబ్బందికి అన్నిరికార్డులను సమయానికి అందించాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో వసతి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సామాజిక తనీఖి నిర్వహణ బాద్యతగా నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఇసి సువార్తయ్య, ఆడిట్ సిబ్బంది నూతన్, జానకిరామ్, నాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్లు, సిఒలు, పీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అభివృద్ధిని ఓర్వలేక ఎమ్మెల్యే సోమిరెడ్డి పై విమర్శలు చేస్తున్న కాకాణి

ముత్తుకూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : అభివృద్ధిని ఓర్వలేక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని టిడిపి మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ముత్తుకూరులోని షాది మంజిల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డి దుసంప్రదాయాలకు తెరలేపాడు జెడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా వ్యవహరించిన వ్యక్తి నోటి నుంచి వస్తున్న భాష చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు . పదే పదే బతుకు అనే పదాన్ని కాకాణి మాట్లాడుతుండటం హాస్యాస్పదమన్నారు. పదేళ్ల క్రితం సోమిరెడ్డి కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులున్నాయని నకిలీ పత్రాలు తయారు చేయించి ఊరు వదిలి పారిపోయిన వ్యక్తి కాకాణి అని అన్నారు. ఇలాంటి వ్యక్తి బతుకు గురించి మాట్లాడటం విచిత్రంగా ఉందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే కాకాణి బూతు పదజాలాన్ని అందుకున్నాడు మంచి మనస్సు ఉంటే అభివృద్ధిని స్వాగతించాలి..అంతే కానీ పదేపదే పసలేని ఆరోపణలు చేస్తూ నీచభాష మాట్లాడటం దుర్మార్గమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కాకాణి చేసిన దోపిడీ, పాపాల కారణంగానే ప్రజలు ఓడగొట్టి ఇంట్లో కూర్చోబెట్టారన్నారు. అధికారం లేదనే అక్కసు అంతా చంద్రబాబు నాయుడు, చంద్రమోహన్ రెడ్డిపై చూపించడమే పనిగా పెట్టుకున్నాడన్నారు. ఇప్పటివరకు సహనంతో వ్యవహరించామని, నీచాతినీచమైన భాష మాట్లాడుతున్న కాకాణిని ప్రజాస్వామ్య విధానంలో ఎక్కడికక్కడ నిలదీసేందుకు సిద్ధమయ్యారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గానికి కాకాణి గోవర్ధన్ రెడ్డి కర్మలా తయారయ్యాడని, ప్రజాభీష్టం మేరకు ఎమ్మెల్యేగా ఎన్నికైన నాయకుడిపై పరుషపదజాలం ప్రయోగిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నాడన్నారు. ఇలాంటి పనులతోనే గత ఎన్నికల్లో వైసీపీ 151 నుంచి 11 సీట్లకు పరిమితమైందన్నారు. ప్రజలు చీకొట్టి తరిమేసినా ఇంకా ఇలాంటి నాయకులకు సిగ్గురాకపోవడం బాధాకరమన్నారు. ప్రజాప్రతినిధులుగా వ్యవహరించిన ఇలాంటి వ్యక్తులు ప్రజాస్వామ్య విలువల్ని ఏం కాపాడగలరు అని ప్రశ్నించారు. గుడ్డ కాల్చి ముఖాన వేయడమే మొదటి నుంచి కాకాణి

స్పర్శపై ప్రాథమిక దశ నుంచి అవగాహన

కోవూరు,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : స్పర్శ కార్యక్రమంపై ప్రాథమిక దశ నుంచి పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని హెల్త్ సూపర్‌వైజర్ ఇలియాజ్ అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణంలో శనివారం బాలి కలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 30వ తేది నుంచి ఫిబ్రవరి 13వ తేది వరకు 14 రోజుల పాటు ఈ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని ప్రభుత్వం ఆదేశాలుఇచ్చిందన్నారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు ఉన్నా కనురెప్పలు మూతపడకపోవడం , ముక్కులో నుంచి రక్తం కారడం, చేతులు తిమ్మిరి లక్షణాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ లెప్రసీ వ్యాధి మైక్టో బ్యాక్టీరియాల వలన వ్యాపిస్తుందన్నారు. ప్రాథమిక దశలో వీటిని గుర్తిస్తే అంగ వైకల్యాన్ని అరికట్టవచ్చన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి విద్యార్థులకు పలు ఆరోగ్యపరమైన సూచనలిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ ప్రియాంక, ఏఎన్‌ఎం సుభాషిణి, ఏఏ సురేష్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన కావలి ఎమ్మెల్యే

బిట్రగుంట ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: మండల కేంద్రమైన బోగోలులో ఇటీవల అకాల మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు శ్రీరామగిరి శ్రీనివాసులు కుటుం బాన్ని శనివారం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పరామర్శించారు. అకాల మృతి చెందిన శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టు కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మండల టిడిపి కన్వీనర్ ఎం. నాగేశ్వరరావు, నాగులవరం సొసైటీ అధ్యక్షుడు, బోగోలు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ చిలకపాటి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

కిషోర్ బాలికలకు అవగాహన సూపర్వైజర్ సురే

విడవలూరు,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: మండలంలోని ముదివర్తి ఉప్పర తోపు అంగన్వాడి కేంద్రంలో కోవూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ విడవలూరు సూపర్వైజర్ సురేఖ ఆధ్వర్యంలో కిషోర్ బాలికలకు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ కిషోర్ బాలికలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి తద్వారా ఆరోగ్యంగా ఉండడం,మంచి ఆలోచనలతో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అవగాహన కల్పించారు. ముఖ్యంగా కిషోర్ బాలికలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలుసుకోవాలని సూచించారు . కిషోర్ బాలికలపై ఎవరైనా వ్యక్తులు చట్ట వ్యతిరేకంగా, బలవంతంగా ఒడికట్టితే చిల్డ్రన్ 1098, ఉమెన్ 181 హెల్ప్ లైన్ నంబర్లను సంప్రదించి సమస్యలను తెలపాలన్నారు. కిషోర్ బాలికలు బాల్య వివాహాలను వ్యతిరేకించి జీవిత భవిష్యత్తు కోసం ప్రతి విద్యార్థిని ముందుకు వెళ్లాలని ఆకాంక్షి ంచారు. అనంతరం కిషోర్ బాలికలచే ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలుకె. తిరుపతమ్మ, టి.హేమలత, డక్కా శారద, ఎన్ .శీనమ్మ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పల్లకి సేవ

కోవూరు,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థా నంలో మాఘమాస శనివారం ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధ లతో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగవల్లి పత్రా లతో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులప ండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంద్ర స్వామి, భక్తులు ఉన్నారు.

తహసీల్దార్‌ను పరామర్శించిన రాధన్న

కోవూరు,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : కోవూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య సతీమణి స్వాతి ఇటీవల మృతిచెందిన విషయం విధితమే. ఈ మేరకు కుటుంబ సభ్యులను శనివారం మాజీ ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి పరామ ర్శించి తన సానుభూతిని తెలిపారు. స్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులిర్పంచారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు శేఖర్ స్వామి, తదితరులు ఉన్నారు.

పాడి, పంట లేనిదే దేశం లేదు

– పెయ్యదూడల ఉత్పత్తిపై రైతులు చొరవ చూపాలి

కోవూరు,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : భారతదేశం పాడి, పంటలకు కొలువైనదని, ఇవి లేకపోతే దేశమే లేదని దీనిని దృష్టిలో పెట్టుకుని పాడి రైతులు మేలుజాతి పెయ్యదూడల ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ నాయక్ అన్నారు. కోవూరులోని శాంతినగర్ పశు వైద్యశాల సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేలుజాతి పెయ్యదూడల ఉత్పత్తికి పాడి రైతులు లింగ నిర్ధారణ వీర్యాన్ని ఉపయోగించుకుని పశు ఉత్పత్తిపై దృష్టి పెట్టాలన్నారు. గతంలో దీనికి రైతులు 500 చెల్లించాల్సి ఉండేదని, ప్రస్తుతం 300కు తగ్గించి 150 రూపాయలు సబ్సిడీతో రైతు 150 చెల్తిస్తే సరిపోతుందన్నారు. అదేవిధంగా ఒక ఎకరా నుంచి 5 ఎకరాల వరకు బహు వార్షిక గడ్డి గ్రాసాలను పెంచుకునేందుకు పాడి రైతులు ముందుకు వస్తే ఎకరాకు 32 వేల వరకు అవసరమైన ఎరువులు, గడ్డి విత్తనాలు పశు సంవర్ధక శాఖ అందిస్తుందన్నారు. అదేవిధంగా పశు కిసాన్ క్రెడిట్ కార్డులను పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాన్నారు. ఈ పథకం ద్వారా 1.50 లక్షల నుంచి 2 లక్షల వరకు ఎటువంటి సబ్సిడీ లేకుండా బ్యాంకుద్వారా రుణాలు ఇప్పటివరకు 3500 మంది రైతులకు అందజేయడం జరిగిందన్నారు. మినీ గోకులాలపై కూడా రైతులు దృష్టి సారించాలని సూచించారు. అదేవిధంగా గడ్డి విత్తనాలను కూడా 75 శాతం సబ్సిడీతో రైతులకు అందజే స్తున్నామన్నారు. ప్రస్తుతం మరో 124 మెట్రిక్ టన్నుల పశుగ్రాస విత్తనాలకు ఇండెంట్ పెట్టడం జరిగిందని, రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులు పొందవచ్చన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని పశు సంవర్ధక శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారన్నారు. జిల్లాలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను పరిగణలోకి తీసుకుని వాటి ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధికి ఇప్పటివరకు 450 కోట్ల రుణా లను అందించేలా చొరవ తీసుకోవడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఎన్ఎల్ఎం పథకం ద్వారా 50 లక్షల సబ్సిడీతో రైతులకు కోళ్ల పరిశ్రమ, పాడి పరిశ్రమ, మేకలు, గొర్రెలు పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని, రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్ర మంలో డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ శ్రీనివాస్, పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సోమ య్య, డాక్టర్ నాగమణి, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్యలు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ సుష్మ, డాక్టర్ షబానా, డాక్టర్ రామచంద్రారెడ్డి, పశు సహాయకులు , రైతులు ఉన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

బిట్రగుంట ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: బోగోలు కు చెందిన అర్పుద రాజ్ మేరీ హెలెన్ దంపతుల కుమారుడు రూపెట్ బాల స్వామి వివాహం బోగోలు లోని హోలీ ఫ్యామిలీ చర్చి లో శనివారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఆయన వెంట సోమశిల ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, మండల టిడిపి కన్వీనర్ ఎం. నాగేశ్వరరావు, నాగులవరం సొసైటీ అధ్యక్షుడు చిలకపాటి. వెంకటేశ్వర్లు, టిడిపి నేతలు ప్యాట్రిక్, ఎస్. ఆర్పుతరాజు(మాకా)తదితరులు పాల్గొన్నారు.

విద్యాంజలిని విజయవంతం చేద్దాం

కావలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : కావలి పట్టణంలో బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యాంజలి 2.0 కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఉప జిల్లా విద్యాశాఖ అధికారి హరిప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యాంజలి కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని హెచ్ఎంలు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలన్నీ విధిగా విద్యాంజలి 2.0లో లాగిన్ కావాలన్నారు. ఇందుల్లో బాగంగా మండల విద్యాశాఖ అధికారులు బి.గోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ స్వచ్ఛందంగా ప్రైవేటు వ్యక్తులు సమాజ భాగస్వామ్యంతో పాఠశాలలు అభివృద్ధికి దోహదపడే వినూత్న కార్యక్రమం అని వివరించారు. దోనర్ యాప్‌లో యాక్టివిటిస్‌లను నమోదు చేయాలన్నారు. గ్రామంలో చదువుకున్న నిరుద్యోగులు, ఉద్యోగులు ఎన్నారైలు దాతల సహకారంతో పాఠశాల పురోభివృద్ధికి పాటుపడాలన్నారు. విద్యాంజలి కార్యక్రమం గురించి ఆర్పీ పిఎన్.అనీల్‌కుమార్ వివరించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యాంజలిపై శిక్షణ

జలదంకి,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:కమ్యునిటి మరియు ప్రవేటరంగ భాగస్మామ్యంద్వార ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విద్యాంజలి2.0 కెార్యక్రమంపై శనివారం శిక్షణాకార్యక్రమం నిర్వహించారు.స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలొ జరిగిన శిక్షణను ఎంఇఒ నాగేశ్వరరావు ప్రారంబించారు.ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు దాతలు,విశ్రాంత ఉద్యోగులు,సంపన్న వర్గాలవార్ల సహకారంతో పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించుట తద్వార నాణ్యమైన విద్యను పిల్లలకు అందించడం లక్ష్యంగ సాగాలన్నారు.ప్రభుత్వం పాఠశాలల సమాజము బాగస్వామ్యం విద్యాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయురాలు విందావళి,ఆయా పాఠశాలల పధ్రానొపాధ్యాయులు,సిఆర్ఎంటిలు పాల్గొన్నారు.రిసొర్సు పర్సన్స్ గకె తిరుపతిస్వామి,టి రవిలు వ్యవహరించారు.

ఆర్ ఎస్ ఆర్ లో ఘనంగా నేషనల్ స్టార్టప్ డే

బిట్రగుంట ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు ఖినేషనల్ స్టార్టప్ డేఖి వేడుకలు ఎంతో ఉత్సాహంగాజరిగాయి.ఆత్మనిర్భర్ భారత్ మరియు వికసిత్ భారత్ లక్ష్యంగా యువతలో నూతన ఆవిష్కరణ లను, పారిశ్రామికవేత్తలుగా ఎదిగే నైపుణ్యాలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని కళాశాల ఇన్నో వేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా హాజరైన స్టార్టప్ మెంటార్ జి.జయ రాంపవన్ కుమార్ మాట్లాడుతూ, "ప్రస్తుత డిజిటల్ యుగంలో ఇంజనీరింగ్ విద్యా ర్థులు కేవలంఉద్యోగస్తులుగా కాకుండా,ఉద్యోగ కల్పకులుగామారాలనీ,నూతన ఆలోచనలతో సామాజిక సమ స్యలకు పరిష్కారం చూపే స్టార్టప్‌లను ప్రారంభించాలని పిలుపునిచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వీర నారాయణ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల వినూత్న ఆలోచనలకు కళాశాల కల్పిస్తున్న మద్దతు, సదుపా యాలను గురించి వివరిస్తూ కళాశాలలో "ఫౌండర్స్ డెన్" పేరుతో ఇన్నోవేషన్ మరియు స్టార్ట్ అప్ క్లబ్ ప్రారంభించబోతున్నామని, విద్యార్థులందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని వృద్ధిలోకి రావాలని వివరించారు.కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఆర్వి రమణారెడ్డి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ ఇంచార్జ్ మహేష్ రెడ్డి,ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. లక్ష్మి ,ఐ ఐ సి ప్రెసిడెంట్ డాక్టర్ బి.సత్యనా రాయణ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.బృందావని, కన్వీనర్ ఎస్.వి.మౌలిక, అన్ని డిపార్ట్మెంట్ ల హెచ్‌వో డీలు, అధ్యాపకులు, మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో వేగూరు రోడ్లకు మోక్షం

కోవూరు,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : కోవూరు మండలం వేగూరు పంచాయతీ ప్రధాన రహదారి గత సంవత్సరాలుగా గుంతల మయంగా మారి ద్విచక్ర వాహన చోదకులు, పాదచారులు సైతం తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఇటీవల గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే దృష్టికి ప్రధాన రహదారి దుస్థితిని గ్రామ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకులు తీసుకువచ్చారు. ఈ నేపథ్ యంలో శనివారం వేగూరు ప్రధాన రహదారి ప్యాచ్ వర్క్ పనులను పూర్తి చేయడం జరిగింది. ఇందుకు ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ అమరావతి,టీడీపీ నేత సుబ్బానాయుడు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు.

ఉప్పుటూరులో విద్యుత్ వెలుగుల ప్రారంభం

నెల్లూరు రూరల్,జనవరి 7, ప్రభాతవార్త : నెల్లూరు రూరల్‌లో నిరంతర అభివృద్ధికి మరో అడుగునెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పుటూరు గ్రామంలో 80 లక్షల రూపాయల వ్యయంతో చంద్రన్న విద్యుత్ వెలుగులు త్రీఫేస్ కరెంట్ పనులకు నేడు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కలిసి ప్రారంభించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో దాదాపు 370 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా చేయాలనే లక్ష్యంతో త్రీఫేస్ కరెంట్ పనుల ద్వారా నిర్విరామ విద్యుత్ సరఫరా అందించనున్నట్లు స్పష్టం చేశారు .మాటకు కట్టుబడి, ప్రజలకు అండగా నిలిచే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ రెండు కళ్లలా భావిస్తూ పాలన సాగిస్తున్నామని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సహాయ సహకారాలతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరుగుతోందని పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి, యువనేత నారా లోకేష్ గారికి, జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ గారు, ఆనం రామ నారాయణ రెడ్డి గారు, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, జెడ్‌పి కోప్షన్ మెంబర్ అలాబక్షు, క్లస్టర్ ఇన్‌చార్జులు, మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, టీడీపీ, బీజేపీ నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తిరుమల లడ్డుపై వైసిపి నాయకులు అసత్య ప్రచారం జనసేన పార్టీ సీనియర్ నాయకులు చదలవాడ హరీష్



ఆత్మకూరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : తిరుమల లడ్డు కల్తీ విషయంలో ఎలాంటి తప్పు జరగనట్లుగా,క్లీన్ చిట్ వచ్చినట్లు వైసిపి పార్టీ నాయకులు వ్యవహరించడం హాస్యాస్పదంగా ఉందని జనసేన పార్టీ సీనియర్ నాయ కులు చదలవాడ హరీష్‌కుమార్ తీవ్రం గా విమర్శి ంచారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళే ఉద్దేశంతో ఆత్మకూరు నియో జకవర్గంలో అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద భారీ ఫ్లెక్స్ ఏర్పాటు చేసి గోవింద నామాలతో భక్తులకు వాస్తవాలు వివరిస్తున్నట్లు తెలిపారు. సిబిఐగానీ, సిట్‌గానీ, సుప్రీం కోర్టుగానీ ఎక్కడా లడ్డు కల్తీ జరగలేదు అని స్పష్టంగా ప్రకటించలేదని తెలిపారు. అయినా వైసిపి నాయకులు క్లీన్ చిట్ వచ్చినట్లుగా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. సుమారు 300 సంవత్సరాలకు పైగా భక్తుల విశ్వాసానాకి ప్రతీకగా నిలిచిన తిరుమల లడ్డును ఆవు నెయ్యి కాకుండా పామాయిల్,రసాయానాలు ఉపయోగించి తయారు చేసి దాదాపు 233 కోట్లు రూపాయాలు అవినీతికి పాలుపడ్డారని విమర్శించారు. దేవుడంటే భయం, భక్తి భాద్యత, లేని కొందరి తప్పు నిర్ణయాల వల్ల ఈ ఘోరమైన కల్తీ జరిగిందని పేర్కున్నారు. ఇది కేవలం పరిపాలన వైఫల్యం కాదని భక్తుల విశ్వాసాలపై జరిగిన దాడి అని స్పష్టం చేశారు. వైసిపి నాయకులు ఈ అంశాన్ని రాజకీయ చేసి నిజాలను దాచే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తిరుమల దేవస్థానం ఒక సాధారణ ఆలయం కాదని కొట్లాది మంది భక్తుల ఆత్మీయ విశ్వాసానికి ప్రతీక అని గుర్తు చేశారు. ఆవు నెయ్యితో లడ్డు తయారువ్వాలి అని కోరడం రాజకీయ డిమాండ్ కాదు అది భక్తుల విశ్వాసం అని స్పష్టం చేశారు. మేము ఒకటి న్యాయమైన ప్రశ్న అడుగుతున్నాం ! సిట్‌గానీ,సిబిఐగానీ 600 రూపాయాలు విలువ చేసే స్వచ్ఛమైన నెయ్యితో తయ్యారు అయ్యే లడ్డును 400 వందల రూపాయాలకి గిట్టుబాటు అయ్యేలా కోడ్ చేయమని లేదా 40 రూపాయాలు విలువ చేసే పామ్ అయిల్ లేదా ఇతర ప్రత్యామ్నాయాలను కలపమని ఎక్కడైనా రాసిచ్చాయా లేదు కదా అని ఆయన ప్రశ్నించారు. జనసేన పార్టీ తరపున పవన్ కళ్యాణ మాటగా నిజంకోసం,ధర్మకోసం మా పోరాటం అని హరీష్ తెలిపారు. ఈ అంశంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంగం మండలం సీనియర్ నాయకులు దాడి భాను కిరణ్, ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి శ్రీరామ్, ఏఎస్‌పేట మండలం అధ్యక్షులు సయ్యద్ అక్బర్‌బాషా, మర్రిపాడు మండలం సీనియర్‌నాయకులు ఓరుగంటి చిన్నా, జనసేన నాయకులు పాల్గొన్నారు.

వెంటనే రైతులు తప్పిదాలు సరి చేసుకోవాలి: తహశీల్దార్ చంద్రశేఖర్

విడవలూరు,ఫిబ్రవరి 7ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకాల్లో తప్పిదాలను సరి చేయుటకు విలు అయినందున ప్రతి రైతు భూమి హక్కు సంబంధించి పత్రాలను గ్రామ సచివాలయంలో రెవెన్యూ అధికారులకు అందజేసి పరిష్కరించుకోవాలని తహశీల్దార్ కె. చంద్రశేఖర్ పేర్కొన్నారు. వీఆర్వోలు పట్టాదారు పాసు పుస్తకాల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నమూనా పక్రియలో పూర్తి వివరాలు నమోదు పరచాలన్నారు. వీఆర్వోలు పూర్తయిన నమూనా ప్రక్రియను రైతులకు తెలియపరచి తదుపరి రైతు చేత ఆన్లైన్ వేలిముద్ర వేయించాలని తహశీల్దార్ వీఆర్వోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అబ్దుల్ సలాం, వీఆర్వోలు దుర్గాప్రసాద్ , నిఖిల్, కుమార్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యాంజలి 2.0పై శిక్షణా కార్యక్రమం

తోటపల్లి గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : టిపీగూడూరు మండల కేంద్రంలోని ఎన్‌డిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యాంజలి 2.0పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు వేణుగోపాల్ రెడ్డి, జయరామనాయుడు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానంలో భాగంగా అమలులో ఉన్న విద్యాంజలి ద్వారా పాఠశాలలకు అవసరమైన అంశాలను నమోదు చేయవచ్చని తెలిపారు. విద్యాంజలి ద్వారా నమోదు ప్రక్రియ సులభంగా జరిగేలా ఏర్పాట్లు ఉన్నాయని, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ఇది ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు, ఇతర దాతలు స్పందించి పాఠశాలల అవసరాలను తీర్చేందుకు ఈ విధానం ద్వారా అవకాశం కలుగుతుందని వివరించారు. అలాగే విశ్రాంత ఉపాధ్యాయులు, సేవా భావం కలిగిన వ్యక్తులు, యోగ శిక్షకులు తమ సేవలను విద్యాంజలి ద్వారా అందించవచ్చని తెలిపారు. విద్యాంజలి నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ మాత్రమే కార్యక్రమాలు నిర్వహించాలనీ, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత ప్రధానోపాధ్యాయులకు చర్యలు తీసుకునే అధికారం ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమలవుతున్న ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందని మండల విద్యాధికారులు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండలంలోని అన్ని క్లస్టర్ల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

నెల్లూరు క్రైం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: నెల్లూరు సౌత్ రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. మృత్తునికి సుమారు 50 – 60 ఏళ్ళ నడుమ వయస్సు ఉంటుందని, ఎరుపు రంగు శరీర వర్ణం కలిగి, తెలుపు, నలుపు, పసుపు రంగులు గల హాఫ్ హాండ్స్ టీ షర్టు, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడిని గుర్తించడానికి మృతుని వద్ద ఎటువంటి ఆధారాలు లభించకపోవడతో గుర్తు తెలియని వ్యక్తిగా భావించి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి రైల్వే ఎస్సై ఎన్ హరిచందన దర్యాప్తు చేపట్టారు.

10న ఎన్‌బికెఆర్‌లో మెగా జాబ్‌మేళా

కోట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో లాష్ ఫౌండేషన్ సౌజన్యంతో ఈ నెల 10వ తేదీన మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి చెప్పారు. శనివారం ఆర్ట్స్ కళాశాలలోని తన కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. జాబ్‌మేళాలో 10వ తరగతి, ఆపై డిగ్రీ, డిప్లొమా ఇంజినీరింగ్, పిజి, ఎంబిఎ, ఎంసిఎ వరకు చదువుకుని ఉన్న నిరుద్యోగ యువతకు ఇదొక మంచి అవకాశమని తెలిపారు. అర్హతలను బట్టి నియామకాలు ఉంటాయని తెలిపారు. ఈ జాబ్‌మేళాలో మానుఫ్యాక్చరింగ్, ఐటీ, సెమీ ఐటీ, మల్టీనేషనల్ కంపెనీల ప్రతినిధులు వస్తారని పేర్కొన్నారు. జీతం 13 వేలు నుంచి రూ.30 వేలు వరకు ఉంటుందని తెలిపారు. ఈ ప్రాంతంలోని నిరుద్యోగులకు ఇదొక సువర్

వెండి నందివాహనంపై శ్రీమల్లికార్జునస్వామి

కామాక్షితాయి గ్రామోత్సవం

బుచ్చి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో వెండి నందివాహన సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా పుష్పాలంకరణ చేశారు. రంగురంగుల సుగంధ పుష్పాలతో చేసిన ప్రత్యేక అలంకారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అధిక సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా హైదరాబాద్‌కు చెందిన బండి నరసారెడ్డి, శైలజమ్మ, దంపతులు ఉభయ కర్తలుగా వ్యవహరించారు. దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఆలయ ఇఒ ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, పాలక మండలి సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

కావలి శివాలయం కుంభమాస తిరునాళ్ళ పోస్టర్ ఆవిష్కరణ

కావలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : కావలి పట్టణంలోని శ్రీ దుర్గా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి(కావలి శివాలయం) కుంభ మాస తిరునాళ్ళు 9వతేదీ నుంచి 19వ తేదీ వరకు 11రోజుల పాటు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవములకు సంబంధించిన పోస్టర్లను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి టిడిపి కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి శివాలయం కుంభ మాస తిరునాళ్ళ భక్తులందరికీ ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని అందించే పర్వదినాలని పేర్కొన్నారు. ఈ 11రోజుల వేడుకల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పరమశివుడి ఆశీస్సులు పొందాలని కోరారు. తిరునాళ్ళ నిర్వహణలో ఆలయ కమిటీ నిర్వాహకులు తీసుకొంటున్న ఏర్పాట్లను మెఎ్మల్యే అభినందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఆలయ ఈఓ అరవ రాధాక్రిష్ణ, ప్రధాన అర్చకులు శశిధర్ గురుకుల్, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

కావలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం 30వ విడత ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం రిలీఫ్‌పండ్ ద్వారా ఇప్పటి వరకు నియోజకవర్గ ప్రజలకు భారీ స్థాయిలో ఆర్థికసాయం అందించామని తెలిపారు. 40మంది లబ్దిదారులకు రూ.27,97,602ల చెక్కులను శనివారం అందజేశారు. ఇప్పటి వరకు 1319మంది దరఖాస్తు చేసుకోగా 962మందికి రూ.7,70,36,586లను మరో 357మంది లబ్దిదారులు దరఖాస్తులు ప్రాసెస్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ నిధులు అభివృద్ధి కార్యక్రమాలకు కాకుండా, పూర్తిగా వ్యక్తిగతంగా తీవ్రమైన ఆనారోగ్యసమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉపయోగపడేలా అందించామని తెలిపారు. పేదవారికి సాయం చేసే అవకాశం తనకు కల్పించిన నియోజకవర్గ ప్రజానీకానికి ఎమ్మెల్యే ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామక్రిష్ణ, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నరసింహా ట్రేడర్స్ నందు భారీగా రేషన్‌బియ్యం పట్టివేత

కావలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : కావలి సమీపంలోని మద్దురు పాడు వద్దగల శ్రీ లక్ష్మీ నరసిం హాట్రేడర్స్ మిల్లులోభారీగా రేషన్ బియ్యం పట్టుబడ్డాయి. శని వా రం విజిలెన్స్,సివిల్ సప్లై, రూ రల్ పోలీసులు మూకుమ్మడి గా మిల్లుపై దాడులు నిర్వహించడం జరిగింది.మిల్లులో తనిఖీలు నిర్వ హించగా రేషన్‌బియ్యం నిల్వల ను గుర్తించడం జరిగింది. విజిలెన్స్ సిఐ శ్రీహరి మాట్లాడారు విజిలెన్స్ ఎస్‌పి శ్రీనివా సరావు ఆదేశాల మేరకు దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో సుమారు 400 రేషన్‌బియ్యం బస్తాలు పట్టు బడినట్లు తెలిపారు. బియ్యాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. మిల్లు యజమాని మదన్‌మోహన్‌రెడ్డిపై క్రిమినల్ కేసు, 6ఏ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో కావలి సివిల్ సప్లై ఉప తహశీల్దార్ విజయమ్మ, రూరల్ ఎస్‌ఐ బాజీబాబు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

బిట్రగుంట ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: బోగోలు మండలం కొండ బిట్ర గుంటలో జరుగుతున్న అభివృద్ధి ప నులను కావలి ఎమ్మెల్యే దగుమాటి క్రిష్ణారెడ్డి, పార్టీ నాయకులు, అధికారులతో కలిసి శనివారం పరి శీలించారు. కోనేరు, తూర్పు దిశ నూతనంగా నిర్మిస్తున్న మెట్లు, క ల్యాణ మండపం, తదితర పనుల ను పరిశీలించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. బ్రహ్మోత్సవాల లోపు పనులన్నీ పూర్త య్యేలా చూడాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

నాడు హైటెక్ సిటీ ద్వారా హైదరాబాద్ ..

నేడు క్వాంటమ్ వ్యాలీ ద్వారా అమరావతి

కోవూరు,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : భారతదేశ భవిష్యత్తు సాంకేతిక రంగాన్ని మలుపు తిప్పే చారిత్రాత్మక ఘట్టానికి శనివారం అమరావతిలో శ్రీకారం చుట్టడం జరిగిందని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని టీడీపీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీకి కేంద్ర మంత్రితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారన్నారు. అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో అమరావతిని క్వాంటమ్ టెక్నాలజీకి ప్రపంచ కేంద్రంగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. నాడు హైటెక్ సిటీ ద్వారా హైదరాబాద్ రూపురేఖలు మార్చిన చంద్రబాబు నాయుడు, నేడు క్వాంటమ్ వ్యాలీ ద్వారా అమరావతి రూపురేఖలు మార్చనున్నారన్నారు. భారతదేశంలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీ మన రాష్ట్రంలో ఏర్పాటు కావడం గర్వకారణమన్నారు. ఈ కారణంగా భారతదేశ భవిష్యత్తు సాంకేతిక రంగంలో పెనుమార్పులు రానున్నాయన్నారు. ఈ క్వాంటమ్ వ్యాలీ ద్వారా గ్లోబల్ టెక్నాలజీ సంస్థలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడతాయని ఈ కారణంగా లక్షలాది మంది యువతకు పెద్ద ఎత్తున ఉపాధి హామీ అవకాశాలు ఏర్పడతాయన్నారు. ఈ సందర్భంగా క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు కృషి చేసి దానికి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

నెల్లూరు రూరల్‌లో చరిత్రాత్మక మార్పులకు శ్రీకారం

నెల్లూరు రూరల్,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎరుగని స్థాయిలో అభివృద్ధి జరుగుతోందని, శాసనస భ్యుడు ఎలా ఉండాలంటే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లాగా ఉండాలని ప్రజలు గర్వంగా చెప్పుకునేలా పనిచేస్తానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నేడు 31వ డివిజన్ పరిధిలోని సంతోష్‌నగర్‌లో 35 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా నివసించే ఈ డివిజన్‌కు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 125 కోట్ల రూ పాయలతో 200 కిలోమీటర్ల మేర త్రాగునీటి పైప్‌లైన్లు, అన్ని విలీన గ్రామాలలో నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు. అలాగే మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి అంబాపురం, అక్కచెరువుపాడు ప్రాంతాలలో వాటర్ ట్యాంకుల నిర్మాణానికి అతి త్వరలో శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు.నెల్లూరు రూరల్ అభివృద్ధికి తన శక్తికి మించి కృషి చేస్తున్నానని, ఇంత మంచి పనులు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రజలందరూ అండగా నిలవాలని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బత్తల మంజుల, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, దేవస్థాన కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

స్వచ్ఛ 'నెల్లూరే' లక్ష్యం: జడ్పి సిఇఓ ఎల్.శ్రీధర్‌రెడ్డి

కోట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త నెల్లూరు జిల్లాలో అన్ని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జడ్పి సిఇఓ ఎల్.శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం కోట మండల పరిషత్ కార్యాలయానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఏకీకృత కుటుంబ సర్వేపై ఎంపిడిఓ దిలీప్‌కుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కోట మండలంలో 44 శాతం సర్వే పూర్తయిందని ఎంపిడిఓ వివరించారు. సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ రథాలు పల్లెబాట పట్టనున్నాయని చెప్పారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో కూటమి ప్రభుత్వం మార్పులకు శ్రీకారంచుట్టిందన్నారు. అందులో భాగంగా ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తయారు చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని తెలిపారు. ఇప్పటికే 11 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. వ్యర్థాలు ఇస్తే సరుకులను ఇస్తారని చెప్పారు. నిర్ణయించిన గ్రామాలకు స్వచ్ఛ రథాలు వెళతాయని చెప్పారు. ఇళ్ల ముంగిటకు వెళ్లిన సమయంలో గ్రామ ప్రజలు వారి వద్ద ఉన్న పొడి చెత్తకు సంబంధించి ప్లాస్టిక్ వ్యర్థాలు, పేపర్లు, విద్యుత్ తీగలు, ఇనుప సామగ్రి తదితర వస్తువులు స్వయంగా అమ్ముకోవచ్చని తెలిపారు. వచ్చిన డబ్బులతో రథాల్లో ఉన్న బియ్యం, చక్కెర, సబ్బులు, కాఫీ పొడి తదితర నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. ఇంటింటికి స్వచ్ఛ రథాలు వెళ్లే కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా 220 గ్రామాల్లో చేపట్టాలని నిర్ణయించామన్నారు. త్వరలో మరో ఐదు మండలాలకు స్వచ్ఛ రథాలు పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయన వెంట ఎంపిడిఓ దిలీప్‌కుమార్, డిప్యూటీ ఎంపిడిఓ ఆలీబాషా ఉన్నారు.

ఎన్‌బికెఆర్ ఇంజినీరింగ్ కాలేజి అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రదానం

కోట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న సుబ్బారెడ్డికి డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శనివారం కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి, డీన్ సిహెచ్‌ఆర్ విక్రమ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసులు, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి శ్రీహరిరెడ్డి, సహచర అధ్యాపకులు అభినందించారు. సుబ్బారెడ్డి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) తిరుచనాపల్లిలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని ప్రదానం చేశారు. డూప్లెక్స్ స్టెయిన్‌లెస్ స్టీల్ 2205 అయిన్ సింగిల్ పాయింట్ ఇంక్రిమెంటల్ ఫార్మింగ్ మరియు ఫార్మాబిలిటీ మైక్రోస్ట్రక్చర్ మరియు టెక్చర్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను పిహెచ్‌డి ప్రదానం చేసినట్లు సుబ్బారెడ్డి తెలిపారు. ఈ పరిశోధనలకు పర్యవేక్షకులుగా ప్రొఫెసర్ లెనిన్ సింగర్ వేలు, సత్యనారాయణ వ్యవహరించారు. డూప్లెక్స్ అధిక బలం అద్భుతమైన తుప్పు నిరోధించడం, మంచి జీవ అనుకూలత కలయిక కారణంగా సముద్ర బయోమెడికల్ ఇంజినీరింగ్‌లో అనువర్తనాలు కలిగి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

జడ్పి సిఇఓను సన్మానించిన ఎంపిపి సౌజన్యారెడ్డి

కోట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త కోట మండల పరిషత్ కార్యాలయానికి శనివారం జడ్పి సిఇఓ శ్రీధర్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ మండలాధ్యక్షురాలు వేమారెడ్డి సౌజన్యారెడ్డి, వేమారెడ్డి షనీల్‌రెడ్డిలు సిఇఓ శ్రీధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం జడ్పిటిసి సభ్యులు కోటయ్య కూడా సిఇఓను శాలువాతో సన్మానించారు.

ఏపి హంస జిల్లా కార్యవర్గ సమావేశం

నెల్లూరు,ఫిబ్రవరి7 ప్రభాతవార్త– విద్య శనివారం నగరంలోని స్థానిక యూటిఎఫ్ కార్యాయంలో ఏపి హంస జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకరరావు , జిల్లా కార్యదర్శి కిరణ్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చేజర్ల మాట్లాడుతు రాష్ట్ర వైద్య శాఖలో ప్రభుత్వం రేష్నలైజేషన్‌లో భాగంగా జీఓ నెంబర్ 143 ద్వారా 14మంది వైద్యులు,వైద్య సిబ్బందిని సర్దుబాటు పేరుతో బదీలీ చేయటం జరిగిందన్నారు. బదీలీపై వెల్లి పిహెచ్‌సీల్లో పనిచేసే వారికి అక్కడు జీతాలు ఇచ్చేలా చేయ్యాలని కోరారు. ఇలా జరుగక పోవటంతో గతంలో వారు పనిచేసేది వేరేప్రాంతం, జీతం తీసుకునేది వేరేప్రాంతం కావటంతో అనేక ఇబ్బందలు ఎదుర్కుంటున్నామన్నారు. వైద్యశాఖ మంత్రి సత్యకుమార్‌ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎంపిక చేశారు. కాగా ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలో అసోసియేట్ అధ్యక్షులుగా టి.సిధార్థరెడ్డి, కార్యదర్శిగా వై.జగదీశ్వరి, నిర్వహణ కార్యదర్శిగా ఎం.బాలనాగమ్మ, సంయుక్త కార్యదర్శిగా ఎం.సత్యవేణిలు, వాకాడు తాలూకా నుండి ఉపాధ్యక్షులుగా ఐ.రిజిని మంజూభాషిని, కార్యదర్శిగా ప్రవీనా, కోశాధికారిగా బి.భాస్కర్, ఉపాధ్యక్షురాలిగా పద్మావతి, పబ్లిసిటీ కార్యదర్శిగా ఎస్.కృష్ణమ్మ, మహిళా వింగ్ కార్యదర్శిగా జి.విక్టోరియా , సంయుక్త కార్యదర్శులుగా బి.ఉష, కె.జయలక్ష్మీ, లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మరిమణ, మజార్, గౌస్‌బాషా, రేవతి, ఉమా, రాజేశ్వరి, నాగయ్య, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న లేగదూడల ప్రదర్శన

- విజేతలకు బహుమతులు పంపిణీ

కోవూరు,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల ప్రాంగణంలో శనివారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రీకృత వీర్య సేకరణ కేంద్రం సహకారంతో లేగదూడల ప్రదర్శన సూడి పశువులకు చికిత్స శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలను పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేలుజాతి పశు ఉత్పత్తులపై పాడి రైతులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నేటి పెయ్యదూడలే రేపటి పశువులని, లింగ నిర్ధారణ వీర్యం ద్వారా మేలుజాతి పెయ్యదూడలు పుట్టే అవకాశం ఉందని, దీనిపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.జిల్లాలోనే కోవూరుకు పాడి విషంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, దానిని కొనసాగించాలన్నారు.ఈ లేగదూడల ప్రదర్శనకు ఇంత పెద్ద ఎత్తున రైతులు రావడం శుభపరిణామం అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ శ్రీనివాస్, పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సోమయ్య, డాక్టర్ నాగమణి, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్యలు పలు సూచనలు చేశారు.

– విజేతలు వీరే.. స్థానిక శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించిన లేగదూడల అందాల పోటీల ప్రదర్శనకు పెద్ద ఎత్తున పాడి రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ రమేష్ నాయక్ నాలుగు బహుమతులను గుర్తించారు. ప్రథమ బహుమతి అత్తిపల్లి గోవిందురెడ్డి, ద్వితీయ బహుమతి మడపర్తి శేఖర్, తృతీయ బహుమతి ఇంతా శ్రీకాంత్‌రెడ్డి, నాల్గవ బహుమతి కె. అంకమ్మలకు పశు సంవర్ధక శాఖ అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో పాల్గొన్న పాడి రైతులకు బహుమతితో పాటు పశు దాణా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ సుష్మ, డాక్టర్ షబానా, డాక్టర్ రామచంద్రారెడ్డి, పశు సహాయకులు , రైతులు ఉన్నారు.

కండలేరులో 57.900 టీయంసీల నీటిమట్టం

కండలేరుడ్యాం(రాపూరు),ఫిబ్రవరి 7పభాతవార్త మండలంలోని కండలేరు జళాశయంలో శనివారం ఉదయానికి 57.900 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల, కండలేరు వరద కాలువ ద్వారా 200 క్యూసెక్కుల నీరు జళాశయంలోకి వస్తుండగా జళాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 200 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 200 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1540 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1940 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

నారాయణ ఫార్మసీ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు

నెల్లూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త–వైద్యం నెల్లూరులోని నారాయణ ఫార్మసీ కళాశాలలో వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి.ఇందిర హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. గౌరవ అతిథులుగా డాక్టర్ పి.శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ బి.రవిచంద్రన్, బీవీ రామారావు, వై.వినయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఈపీసీ డైరక్టర్ డాక్టర్ బి.దత్తాత్రేయ శర్మ, నారాయణ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సుజాత, బోధనా బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. అతిథులు తమ ప్రసంగాల ద్వారా విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు. విద్యా రంగంలో ప్రతిభ చూపిన అకడమిక్ టాపర్లకు, క్రీడలలో విజేతలు, రన్నర్స్‌కు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వార్షికోత్సవం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందించే వేదికగా విజయవంతంగా ముగిసింది.

పిన్నెల్లి సోదరులకు చెవిరెడ్డి పరామర్శ

వెంకటాచలం ఫిబ్రవరి 7, ప్రభాతవార్త జిల్లా జైల్లో రిమాండ్ లో ఉన్న పిన్నెల్లి సోదరులను మాజీ ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కాటసాని రామిరెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రగిరి **మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..** ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా వచ్చేది వై.యస్.ఆర్.సి.పి ప్రభుత్వమే, వై.యస్.జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలు ప్రశ్నించకూడదని ఈ అమానుషంగా దాడులు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం నియంతలాగా పరిపాలిస్తూ అక్రమ కేసులు , అరెస్టులకు ఈ ప్రభుత్వం సిద్ధపడుతుందన్నారు. పెద్ద పెద్ద నియంతలే దేశాలు వదిలి పారిపోయారన్నారు. కుట్రలు కుతంత్రాలు వెన్నుపోటుతో పుట్టిన పార్టీ చంద్రబాబు తెలుగుదేశం పార్టీ అన్నారు. ఒక తండ్రి ఆశయాల కోసం, అక్రమ కేసులలో 16 నెలలు జైల్లో పెట్టిన పోరాటస్ఫూర్తితో ఎదిగిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. జగన్మోహన్ రెడ్డి దగ్గర నుండి కింద స్థాయి కార్యకర్తలు అక్రమ కేసులు, అరెస్టులకు భయపడతారు అనుకుంటే అది మీ పొరపాటు అవుతుందన్నారు. పిన్నెల్లి సోదరులకు న్యాయస్థానం స్పెషల్ కేటగిరీ కింద చూడాలని చెప్పిన కూడా కనీస సౌకర్యాలు కల్పించకుండా, న్యాయస్థానాల ఆదేశాలను కూడా అమలు చేయకుండా అధికారులు బరితెగిస్తున్నారు. కూటమి నాయకుల రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ఏ ఏ అధికారులు ఎగిరెగిరి పడుతున్నారో కాలమే వాళ్లకు సమాధానం ఇస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలోని నాయకులు మూడేళ్ల తర్వాత ఎక్కడ ఉంటారో తెలియదని ఆరోజు ఈ అధికారుల పరిస్థితి ఏమిటని మండిపడ్డారు. మీరు చేస్తున్న అధికార దుర్వినియోగానికి ఆ రోజు శిక్ష ఏంటో చూస్తారని అప్పుడు మీ వెనక ఎవరూ రారని హెచ్చరించారు. అనుభవంతో చెబుతున్న తప్పు చేస్తున్న అధికారులు తర్వాత పశ్చాత్తాప పడిన ఉపయోగం లేదన్నారు. **బనగానపల్లి మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ..** చనిపోయిన వాళ్లు తెలుగుదేశం పార్టీ కార్యకర్త లు చంపినవాళ్లు టిడిపి వాళ్లే కానీ పిన్నెల్లి సోదరులపై అక్రమ కేసులు బనాయించారు. కనీసం భోజనం మెనూ కూడా అందించడం లేదన్నారు. అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకుల్లాగా వ్యవహరిస్తున్నారన్నారు. మా ప్రభుత్వం వచ్చాక ఎవరైతే అధికారులు పిన్నెల్లి సోదరులను ఇబ్బంది పెడుతున్నారో వాళ్ళ అందరి పైన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

నక్ష ప్రాజెక్టు పనితీరుపై కమిషనర్ వైఓ.నందన్ ఆకస్మికంగా తనిఖీ

నెల్లూరు కార్పోరేషన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో జరుగుతున్న నక్ష ప్రాజెక్టు కార్యక్రమం పనితీరును కమిషనర్ వై.ఓ నందన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. నక్ష ప్రాజెక్టు కార్యక్రమం పురోగతిని సంబంధిత విభాగం టౌన్‌ప్లానింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నక్ష ప్రాజెక్టు నిర్వహణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్దేశించాయని, ప్రణాళికాబద్ధంగా ప్రాజెక్టు నిర్వహణను చేపట్టి నగరవ్యాప్తంగా అన్ని భవనాలను నక్షప్రాజెక్టు సర్వే ద్వారా నిర్దేశించిన సమయంలోపు మ్యాపిగ్ చేయించాలని వార్డుప్లానింగ్ సచివాలయ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు.

రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం

వింజమూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త వింజమూరు మండల సర్వసభ్య సమావేశం శనివారం రసాభాసగా జరిగింది. ఎంపీపీ వనిపెంట హైమావతి అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో ఎంపీడ